# కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తున్న

# కేంద్ర మోడీ సర్కార్

### ప్రజా సమస్యలను

### గాలికొదిలిన బిజెపి ప్రభుత్వం

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు

### పరకాలలో సిపిఐ ప్రచార జాత పాదయాత్ర తక్కలపల్లి




**పరకాల, ఆగస్టు 9(పీసిడబ్ల్యూ న్యూస్):**కార్పొరేట్ వర్గాలకు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఊడిగం చేస్తూ ప్రజా సమస్యలను బిజెపి ప్రభుత్వం గాలికొదిలేసిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6న కాజీపేటలో ప్రారంభమైన సిపిఐ ప్రచార జాత యాత్ర నేడు 4వరోజు పరకాలకు చేరుకొని స్థానిక బస్ డిపో నుండి ప్రచార జాత పాదయాత్ర పరకాల పుర వీధుల మీదగా అంబేద్కర్ విగ్రహం వరకు ఉత్సాహపూరితంగా సాగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ తక్కలపల్లి శ్రీనివాసరావు, సిపిఐ సీనియర్ నాయకులు తాటికపాముల వెంకట్రాములు తో కలిసి అంబేద్కర్ విగ్రహంకు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మంద సదాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర సహాయ తక్కలపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యం గొంతునొక్కుతూ ప్రజల హక్కులను కాలరాస్తూ ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు దాసోహం అయ్యారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ ను పరుస్తూ లక్షల కోట్ల రూపాయలను రాయితీలు ఇస్తూ ప్రజల సంక్షేమం మరిచి ప్రజాస్వామ్య గొంతును, ప్రజల గొంతుకను అణిచివేస్తూ కేంద్రం రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను తుంగలో తొక్కుతున్నదన్నారు. ప్రజలపై వారికి చిత్తశుద్ధి ఉంటే వారి సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. నిరంతరం పేదల, బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడే కమ్యూనిస్టులుగా తాము ప్రజాసమస్యలపై ఉద్యమిస్తామని చెప్పారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పాదయాత్రలు ఆగస్టు 6 నుండి ప్రారంభమైన ఈ దేశవ్యాప్త పాదయాత్రలు వివిధ జిల్లాలు, గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల గుండా సాగుతూ అట్టడుగు వర్గాల ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, ఈ జాత ద్వారా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు కొనసాగిస్తూ మార్పు రావాలి మోడీ ప్రభుత్వం దిగాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన ఛలో ఢిల్లీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 6వ తేదీ నుండి 11వ తేది వరకు జరిగే సిపిఐ ప్రచార జాత పాదయాత్రలను, సెప్టెంబర్ 1 తేదీన ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరగబో బద్లావ్ జరూరిహై ర్యాలీతో ముగుస్తాయని తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన ఛలో డిల్లీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తాటికపాముల వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు సిరబోయిన కరుణాకర్, ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, వంగపల్లి సర్పంచ్ నకీర్త రాజు, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, నకిర్త ఓదెలు, జక్క రాజు గౌడ్, కొట్టెపాక రవి, శనిగరపు రాజ్ కుమార్, రాసమల్ల దీనా, గుంటి రాజేందర్, ధర్మల రాంమూర్తి, మండల కార్యదర్శి దుప్పటి సాంబయ్య, నాయకులు లంకదాసరి అశోక్, మదాసి ఉమా, మండల నాయకులు ఎండీ అమీనా, తుమ్మల రమా, ఎండీ నైమా, కోగిల శంకర్, శ్రీపతి రాజయ్య, దొడ్డ పోచయ్య, ఒంటెరు సుధాకర్, నిమ్మల మాలతి, డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల మనోహర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గడ్డం రాజనర్సు, రోంటాల శ్యామ్, తాటికంటి మమత, మాలోత్ మంగ తదితరులు పాల్గొన్నారు.